క్లుప్తంగా

ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి



ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ సమావేశంలో మాజీ గవర్నర్‌లు చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రమేశ్‌బాబు, దామోదర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దోనాదుల మహేశ్, కోశాధికారిగా గుజ్జరి నర్సింహా, ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎంగలి బాలకృష్ణ, పీఆర్వోగా పాషా, టీమర్‌గా రాంచంద్రారెడ్డి, సలహాదారులుగా సంపత్‌కుమార్, చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, అంజయ్య, సునంద, భిక్షపతి, సత్యం, చంద్రకాంత్‌రెడ్డి, రవికుమార్, సురేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు



చలివేంద్రం ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణగౌడ్

ఆమనగల్లు: బాటసారుల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలని రాజేంద్రనగర్ 1104 విద్యుత్ యూనియన్ సర్కిల్ కార్యదర్శి లక్ష్మీనారాయణగౌడ్ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం బుధవారం చలివేంద్రం ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణగౌడ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో తమ యూనియన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు విద్యుత్‌శాఖ ఏఈ సీతారాములు, సయ్యద్ హుస్సేన్, రమేశ్, నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీను, నరేందర్, భానుప్రకాశ్, మోజం, జంగయ్య, రామనాథం, ప్రభుదాసు, విజయ్, వెంకటేశ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా ప్రచారం



బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పత్తి రాజు తదితరులు

యాచారం: భువనగిరి లోక్‌సభ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీజేపీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. నందివనపర్తి, చౌదర్‌పల్లి, యాచారం, తమ్మలోనిగూడ తదితర గ్రామాల్లో నడికుడి కృష్ణ, విజయకుమార్, శ్రీధర్‌గౌడ్, గోగికార్ రమేశ్, పత్తి రాజు తదితరులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు.

వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆమనగల్లు: కిరాణా షాపు వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమనగల్లు కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు కండె పాండురంగయ్య అన్నారు. పట్టణంలో బుధవారం కిరాణా అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన సభ్యుడు మోయిజ్ మృతికి మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం కండె పాండురంగయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కిరాణా షాపుల యజమానులు ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి శ్రీధర్, కోశాధికారి వీరబొమ్మ రామ్మోహన్, సభ్యులు సురేశ్, లక్ష్మయ్య, రాముడు, వెంకటేశ్, కిశోర్, సతీశ్, జగన్, రవి, సంతోశ్, శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

తలకొండపల్లి: రిజర్వేషన్లపై కేంద్రమంత్రి అమిత్ షా మాటలను వక్రీకరించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో అనిల్ మాట్లాడుతూ సిద్దిపేటలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేసినట్లు అనిల్ తెలిపారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రాగానే తెలంగాణలో 4 శాతంగా ఉన్న ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారికి ఇస్తున్నట్లు అమిత్ షా చెప్పినట్లు తెలిపారు. అమిత్‌షా మాటలను వక్రీకరించి రిజర్వేషన్లను రద్దు చేస్తున్నారని, అమిత్ షా అన్నట్లు ప్రచారం చేయడం బాధాకరమన్నారు.



యాచారం: జెండావిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్ తదితరులు



తలకొండపల్లి: జెండా ఆవిష్కరించిన చెన్నయ్య, పెంటయ్య



తుర్కయంజాల్‌లో..

ఘనంగా మేడే వేడుకలు

నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో, ఆయా పరిశ్రమవాడల్లో బుధవారం మేడే నిర్వహించారు. సీపీఎం, సీఐటీయూ, పలు కార్మిక సంఘాలు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు చేసుకున్నారు. కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు ఎర్రజెండా ఎగురవేసి మేడే ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. అనంతరం ఒకరినొకరు కార్మికులు స్వీట్లు తినిపించుకున్నారు.



ఆమనగల్లులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



యాచారం: పంచాయతీ సిబ్బందిని సన్మానించిన మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు



కడ్తాల్: పంచాయతీ కార్మికులను సన్మానించిన ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



ఇబ్రహీంపట్నం: సీఐటీయూ ర్యాలీ



మాట్లాడుతున్న జయలక్ష్మి

మతోన్మాద బీజేపీని ఓడించండి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి

ఇబ్రహీంపట్నం: మతోన్మాద బీజేపీని ఓడించి, సీపీఎంను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో పలుచోట్ల జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక పాష నరహరి స్మారక కేంద్రంలో జరిగిన సమావేశంలో జయలక్ష్మి మాట్లాడారు. మనది లౌకిక ప్రజాతంత్ర దేశమన్న విషయాన్ని మరిచిపోయి బీజేపీ పాలకులు దేశ చరిత్రను వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని ఆరోపించారు. కులమత, ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి లబ్ధిపొందేందుకు యత్నిస్తుందన్నారు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను, హక్కులను కేంద్రంలోని బీజేపీ సర్కార్ హరించివేసిందని విమర్శించారు. భువనగిరి సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేసిన నాయకుడన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సామెల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ జంగయ్య, స్వప్న, పురుషోత్తం,శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి కౌన్సిలర్ విద్యావతి

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలోని బీఆర్‌ఎస్‌కి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజయేందర్‌రెడ్డి బుధవారం తమ అనుచరులతో పాటు బాటసింగారం సహకార సంఘం డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంఏ సత్తార్, వివిధ కాలనీలకు చెందిన సుమారు 300మందితో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, రాజేందర్, జయశ్రీ, శ్రీనివాస్, అనుపమ, హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ లక్ష్మారెడ్డి, దండెం రాజశేఖర్‌రెడ్డి, మరియాల రాజు, అయ్యప్ప రెడ్డి, గంట సుదర్శన్ రెడ్డి, నర్సింగ్, పాల్గొన్నారు.

బండరావిరాలలో..

మాజీ సర్పంచ్, బీఎస్పీ నాయకురాలు బంగారి ఎల్లమ్మసర్వయ్య ఆమె అనుచరులతో కలిసి మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

'చామల'ను గెలిపించండి

ఇబ్రహీంపట్నం: భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి డింపుల్‌రెడ్డి ప్రజలను కోరారు. సంతరోజు కావడంతో బుధవారం సాయంత్రం ఇబ్రహీంపట్నంలో డాగ్ బంగ్లా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. కూరగాయలకు ఇతరత్రా సామగ్రి కొనుగోలుకు మార్కెట్‌కు వచ్చిన వారితో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మహిళలకే అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని వివరించారు. మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడివుందన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, పీఏసీఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి పాల్గొన్నారు.

తండ్రి కోసం.. కూతురు!

- భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న కూతురు అరోని
- గడ్డమల్లయ్యగూడ, చౌదర్‌పల్లి గ్రామాల్లో ప్రచారం

యాచారం: భువనగిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కూతురు, కొడుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపే ధ్యేయంగా ప్రచారంలో దూసుకపోతున్నారు. గడ్డమల్లయ్యగూడ గ్రామంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డిలతో కలిసి అరోని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. చౌదర్‌పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గౌర నర్సింహా, బీఆర్‌ఎస్ నాయకులు జుట్టు శ్రీశైలంతో కలిసి ఆయన కుమారుడు అంజన్ కుమార్ ప్రచారం చేస్తున్నారు. ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు విశేషస్పందన వస్తుందని వారు తెలిపారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కూతురు అరోని తదితరులు

మిద్దెతోటల పెంపకంపై అవగాహన



మిద్దె తోటల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: సేంద్రీయ పద్ధతిలో మిద్దెపై తోటల పెంపకంపై ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ క్రాప్ ప్రొడక్షన్ విద్యార్థులు బుధవారం గృహిణులకు అవగాహన నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు ఎలా సాగు చేయాలో వివరించారు. దీనికి ఉపయోగించే ఎరువులను జీవామృత్, బిజామృత్, సంజీవక్, పంచామృత, వేపనూనె తదితర వాటిని తయారు చేసే విధానాన్ని, ఉపయోగించే పద్ధతులను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో, తక్కువ ప్రదేశంలో మిద్దె తోటల సాగుతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు రామరాజు, డాక్టర్ నాగోజి తదితరులు పాల్గొన్నారు.

'క్యామ' గెలుపే లక్ష్యం

- 8న రోడ్ షో
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి, గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలన్నారు. సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చెసి గెద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకుల దమననీతిని ఎండగట్టాలన్నారు. మంచినీరు, విద్యుత్ సమస్యలపై ప్రజలను చైతన్యపరుస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. ఈ నెల 8వ తేదీన భువనగిరి లోక్‌సభ అభ్యర్థి క్యామ మల్లేశ్ ఇబ్రహీంపట్నంలో నిర్వహించే రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ టేకుల సుదర్శన్‌రెడ్డితోపాటు మొద్దు అంజిరెడ్డి, జెర్కొని రాజు, మల్లేశ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- చరికొండ, ఆమనగల్లు, తలకొండ పల్లిలో ప్రచారం
- చేతిగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన నాయకులు



కడ్తాల్: చరికొండలో మల్లురవికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో నాగర్‌కర్నూల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇందిరా శోభన్‌తో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగులతో పాటు, అన్ని సామాజిక వర్గాలకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధిహామీ పథకం క్రింద రోజు వారి వేతనం రూ.400కు పెంచనున్నట్లు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీతో పాటు, బీమా సదుపాయం కల్పిస్తారన్నారు. మహాలక్ష్మీ పథకం క్రింద నిరుపేద మహిళలకు ఏడాదికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు, దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను, మాయమాటలను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రాములుగౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు యాట నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, మానయ్యలు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని 9వ వార్డులో మల్లురవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనుంజయ, కృష్ణ నాయక్, ఖాదర్‌ఖాద్రి, ఖలీల్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

రాంనుంతల, చిన్నతండా, పెద్దతండాల్లో..

ఆమనగల్లు మండలం రాంనుంతల, చిన్నతండా, పెద్దతండాలలో మల్లురవికి మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందించబోయే 5 న్యాయసూత్రాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జి ఇందిరాశోభన్, పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మాజీ సర్పంచ్ హుమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి: డాక్టర్ మల్లు రవికి మద్దతుగా కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని చంద్రధనలో ఇంటింటి ప్రచారం చేశారు. మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న బీజేపీకి ఓటు వేయొద్దని వేడుకున్నారు. పదేళ్లుపాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్‌ఎస్‌కు మద్దతియ్యొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలకు ఓటేస్తే ప్రయోజనం ఉండక పోగా అభివృద్ధిలో రాష్ట్రం వెనుకబడి పోతుందన్నారు. దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని తెలిపారు. మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టి పదేళ్లు గడుస్తున్నా నిరుపేదల బతుకుల్లో మార్పు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాసు రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, డేవిడ్, ఎంపీటీసీ జోగు రమేశ్, రాజేందర్‌రెడ్డి, రాఘవేందర్, చిత్తరంజన్, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: మల్లురవికి మద్దతుగా ప్రచారం చేస్తున్న మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు

పీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా దేవాగౌడ్



నియామకపత్రం అందజేస్తున్న అశోక్‌గౌడ్

ఇబ్రహీంపట్నం: పీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా ఆదిభట్ల గ్రామానికి చెందిన దేవాగౌడ్‌ను నియమిస్తూ ఆ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా దేవాగౌడ్ మాట్లాడుతూ తమ కుటుంబం మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌తో మమేకమై పనిచేస్తుందని తెలిపారు. పార్టీకి సేవలు అందిస్తున్నందుకుగాను తనకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్లు దేవా తెలిపారు. కష్టించి పనిచేసే కార్యకర్తలకు పార్టీ విస్మరించదన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవినిచ్చిన వారి ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు.

కళాకారులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనలో ఈ నెల 5న ఆదివారం సీతా రామాంజనేయ కళా నాట్యమండళి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ రాయభారం గొప్ప పౌరాణిక పద్య నాటికను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత, శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి బుధవారం చంద్రధన గ్రామానికి వెళ్లి నాటక ఖర్చుల నిమిత్తం కళాకారులకు రూ.15,116 అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కనుమరుగవుతున్న కళలను చక్కని అభినయంతో, ఆట, పాటలతో చక్కగా ప్రదర్శించి కళలను బతికిస్తున్నారన్నారు. ఇలాంటి కళలు కనుమరుగు కాకుండా, పది కాలాల పాటు పదిలంగా ఉండాలంటే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, శ్రీనివాసురెడ్డి, చిత్తరంజన్, ఎంపీటీసీ జోగు రమేశ్, డేవిడ్, జలంధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.